క్లుప్తంగా

కోదాడ మున్సిపాలిటీకి రూ.20 కోట్లు మంజూరు

కోదాడ : కోదాడ మున్సిపాలిటీకి రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు వెలువరించింది. ఇటీవల కోదాడ ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.100 కోట్లు మంజూరు చేయాలని శాసనసభలో కోరిన విషయం విధితమే. దీనికి స్పందించిన ప్రభుత్వం తొలి విడతగా రూ. 20 కోట్లు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ నిధులతో పట్టణంలో మౌలిక వసతులను మెరుగుపరుస్తామని తెలిపారు. నిధులు మంజూరు చేసిన రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

హుజూర్‌నగర్‌లో నేడు 5కే రన్

హుజూర్‌నగర్ : ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాముఖ్యత అవగాహనలో భాగంగా శనివారం హుజూర్‌నగర్‌లోని తహసీల్దార్ కార్యాలయం నుంచి కొత్త బస్టాండ్ వరకు 5కే రన్ నిర్వహించనున్నట్లు ఆర్డీఓ జగదీశ్వరరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పుర ప్రముఖులు, పట్టణ ప్రజలు, యువత అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

నేడు నవజాత శిశువుల వార్డు ప్రారంభం

హుజూర్‌నగర్ : పట్టణంలోని ఏరియా హాస్పిటల్‌లో నూతనంగా ఆధునీకరించిన నవజాత శిశువుల వార్డును ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి శనివారం ప్రారంభిస్తారని సూపరింటెండెంట్ డాక్టర్ కరుణ్‌కుమార్ శుక్రవారం తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ సదుపాయాన్ని సమీప గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రైతులకు అండగా కేసీఆర్

మోతె : సీఎం కేసీఆర్ రైతులకు ఎల్లప్పుడూ అండగానే ఉంటారని సిరికొండ, సర్వారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్లు కొండపల్లి వెంకటరెడ్డి, ముప్పాని శ్రీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సిరికొండ సహకార సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం లక్ష రూపాయల లోపు రైతు రుణ మాఫీ చేసిందన్నారు. సిరికొండ సొసైటీలో 279 మంది రైతులకు 1 కోటి 36 లక్షల రుణ మాఫీ జరిగిందన్నారు. సర్వారం సొసైటీలో 229 మంది రైతులకు 1 కోటి 8 లక్షల రుణ మాఫీ అయిందన్నారు. సొసైటీల సిబ్బంది, రైతులు ఉన్నారు.

ఘనంగా గట్టు శ్రీకాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న వేముల శేఖర్‌రెడ్డి

హుజూర్‌నగర్ : పట్టణంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు గట్టు శ్రీకాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జి.సతీష్, డి.రామరాజు, కె.కోటిరెడ్డి, డి.యల్లయ్య, వి.పుల్లయ్య, ఉమామహేశ్వరరావు, ఎం.వెంకటేశ్వర్లు, సీహెచ్.సోమయ్య, ఎం.శ్రీను, జి.శ్రీను, ఎం.లక్ష్మయ్య, కె.పాల్, కె.శంభిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మట్టి తోలకాన్ని అడ్డుకోవాలని వినతి

చిలుకూరు : మండలంలోని కొండాపురం గ్రామ రెవెన్యూ పరిధిలో గల సర్వే నెంబర్ 472లో పలువురు అక్రమంగా మట్టి తోలకం చేపడుతున్నారని, తక్షణమే అడ్డుకోవాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన పలువురు గొర్రెలు, మేకల పెంపకందారులు శుక్రవారం తహసీల్దార్ సరితకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని 30 కుటుంబాల వారు గొర్రెలు, మేకలను ఆ గుట్టపై మేపుతున్నట్లు తెలిపారు. మట్టి తోలకంతో మూగ జీవాలను మేతలేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గొర్రెల పెంపకందారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలి



విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : మండలంలోని దిర్శించర్లలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం నోట్ బుక్స్, క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కట్టా మాధవి, క్లబ్ సభ్యులు జీలకర రామస్వామి, రామకృష్ణ, బట్టు మధు, శ్రీరాంరెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాసరావు, రంగారెడ్డి, సైదులు, ఉపాధ్యాయులు వెంకటలక్ష్మి, స్వాతి, అంగన్‌వాడీ టీచర్ వెంకటరమణ ఉన్నారు.

సర్వాయి పాపన్న యువతకు స్ఫూర్తి

హుజూర్‌నగర్ : సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్‌ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో పాపన్న గౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆనాటి మొఘల్ సేనల వేధింపుల నుంచి ప్రజలను రక్షించిన గొప్ప వీరుడు పాపన్న అని అన్నారు. కార్యక్రమంలో నాయకులు దొంతగాని శ్రీనివాస్ గౌడ్, పెండెం శ్రీనివాస్‌గౌడ్, నాగండ్ల శ్రీధర్, ఎం.పార్వతి, ఇమ్రాన్, ముడెం గోపిరెడ్డి, నవీన్ నాయక్, వెంటకరెడ్డి, రామలింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టౌన్ హాల్‌లో..

హుజూర్‌నగర్‌లోని టౌన్ హాల్‌లో తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. పట్టణంలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పించారు. పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బహుజన విప్లవవీరుడు సర్వాయి పాపన్న

హుజూర్‌నగర్‌రూరల్ : బహుజన విప్లవవీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొండా భీమయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని బూరుగడ్డలో బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన పాపన్నగౌడ్ జయంతి వేడుకలకు ఆయన హాజరై పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దాసరి శ్రీనివాస్‌యాదవ్, జిల్లా అధ్యక్షుడు మల్లేష్‌యాదవ్, జిల్లా మహిళా కోకన్వీనర్ నాగమణి, హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సుబ్బుగౌడ్, నరసింహారావు, రవి, సునిత, గోవిందు, వీరాంజనేయులు, విజయ్, చందు ఉన్నారు.

చిలుకూరు : మండల కేంద్రంతో పాటు బేతవోలు గ్రామంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో జై గౌడ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సురగాని లింగయ్య గౌడ్, జిల్లా అధ్యక్షుడు కొండా వీరబాబుగౌడ్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : పాపన్నగౌడ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి తదితరులు

బహుజన రాజ్యాన్ని సాధించాలి

నేరేడుచర్ల : బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో బహుజన రాజ్యాన్ని సాధించాలని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని జానలదిన్నలో సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు ఉపేందర్, నర్సింహారావు, రామస్వామి, వెంకటేశ్వర్లు, పవన్‌కుమార్, అజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

పాపన్నగౌడ్ జీవితం బహుజనులకు ఆదర్శం

కోదాడ : బహుజనులను ఏకం చేసి రాజ్యాధికారాన్ని చేజిక్కించుకున్న గెరిల్లా వీరుడు సర్వాయి పాపన్న గౌడ్‌ను జీవితం బహుజనులకు ఆదర్శమని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిల్లుట్ల శ్రీనివాస్ అన్నారు. పాపన్నగౌడ్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం కోదాడలోని బీఎస్పీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కొండా భీమయ్యగౌడ్, పిడమర్తి దశరథ, మాతంగి ఏసుబాబు, సాలె చంటి, కంభంపాటి శ్రావణ్‌కుమార్, చింతల రమేష్, యరసాని కృష్ణ, ఇర్మియ, వీరస్వామి, భరత్, ఉపేందర్, గోపాలస్వామి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం ఆధ్వర్యంలో..

పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో మార్కెట్ చౌరస్తా వద్ద గౌడ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంజన్‌గౌడ్, ఉపేందర్, కొండా సైదయ్య, ఉయ్యాల నర్సయ్య, లక్ష్మణ్, వెంకటేశ్వర్లు, గ్యాస్ శ్రీను, ఎల్లయ్య, సాలయ్య పాల్గొన్నారు.

నడిగూడెం : మండల పరిధిలోని రత్నవరంలో శుక్రవారం సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన



హుజూర్‌నగర్‌రూరల్ : బూరుగడ్డలో నివాళులు అర్పించి మాట్లాడుతున్న కొండా భీమయ్యగౌడ్



కోదాడ : సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఎస్పీ నాయకులు

విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు వల్లపుదాసు మహేష్‌గౌడ్, ఐతగాని చినశంభయ్య గౌడ్, కాసాని ఎల్లయ్యగౌడ్, హుస్సేన్, రవి, డి.ఎల్లయ్య, నర్సయ్య, శ్రీనివాస్, జోస్, సతీష్, నరేష్, వెంకన్న, వీరస్వామి, నాగరాజు పాల్గొన్నారు.

మునగాల : మండల కేంద్రం శివారులోని శ్రీకంఠ మహేశ్వరస్వామి దేవాలయం ఆవరణలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు నారగాని వెంకయ్యగౌడ్, కుల పెద్దగౌడ్ నారగాని వెంకన్న, మామిడి శ్రీనివాస్ గౌడ్, గుండు అంజయ్యగౌడ్, కీర్తి రామస్వామిగౌడ్, అమరగాని శ్రీనివాస్, అశోక్, గోపి, బజార్ బాబుగౌడ్, ప్రదీప్, సందీప్ పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి సర్వాయి పాపన్నగౌడ్

కోదాడరూరల్ : పేద ప్రజల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు, కాపుగల్లు సర్పంచ్ కాసాని వెంకటేశ్వర్లు అన్నారు. పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని కాపుగల్లులో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బాలెబోయిన రాజుగౌడ్, సైదులు, పుల్లయ్య ఉన్నారు.



నేరేడుచర్ల : జానలదిన్నలో పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఎస్పీ నాయకులు



చిలుకూరులో పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మఠంపల్లి : కేక్ కట్ చేస్తున్న గౌడ సంఘం నాయకులు



మునగాల : సర్వాయి పాపన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు



కోదాడరూరల్: పాపన్నగౌడ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

భగీరథ కార్మికుల కనీస వేతనాలు పెంచాలి

మఠంపల్లి: రాష్ట్రంలోని మిషన్ భగీరథలో పనిచేస్తున్న సుమారు 16వేల మంది కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనాలను పెంచాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మఠంపల్లి, మట్టపల్లిలో గల మిషన్ భగీరథ పంప్‌హౌస్‌ల వద్ద సంఘం నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కేవలం రూ.8వేల నుంచి రూ.10వేల వరకు మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. పెరుగుతున్న నిత్యావసరాల ధరలకు ఇది ఏమాత్రం సరిపోదన్నారు. జీఓ నంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచి గుర్తింపు కార్డులు, హెల్త్‌కార్డులు, పీఎఫ్, ప్రమాద బీమా అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు రమేష్, గోపి, శివకృష్ణ, శ్రీరామ్, మట్టయ్య, నర్సింహారావు, నాగరాజు, ఎల్లేష్, కిశోర్, మధు, నరహరి తదితరులున్నారు.



పంపుహౌస్ వద్ద ధర్నా చేస్తున్న ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు నవీన్, నాయకులు

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం

మఠంపల్లి : మండలంలోని రఘునాథపాలెంలో రజక కులస్తులు నూతనంగా నిర్మించిన శ్రీమడేలయ్యస్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యజ్ఞకులు ఫణిభూషణ మంగాచార్యుల ఆధ్వర్యంలో శ్రీమడేలయ్యస్వామి, బంబాదేవి, పోతరాజు, శిఖరధ్వజ ప్రతిష్ఠ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనను దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. బీఆర్‌ఎస్ నాయకులు, గ్రామపెద్దలు సల్వాది సీతారామయ్య, ఎర్రెడ్ల సుధాకర్‌రెడ్డి, సాముల పుల్లారెడ్డి, బోనాల నారపరెడ్డి, పందిరి రామిరెడ్డి, నాగేశ్వరరావు, సైదులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సైదిరెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్తులు

రైతాంగంపై కేసీఆర్‌ది సవతితల్లి ప్రేమ

మునగాల : తెలంగాణ రైతాంగంపై సీఎం కేసీఆర్ సవతితల్లి ప్రేమ చూపుతున్నారని టీడీపీ తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు ఎద్దేవా చేశారు. మండలంలోని నారాయణగూడెంలో ఇటీవల విద్యుదాఘాతానికి గురై మృతిచెందిన రైతు తాళ్లపాక రాంబాబు కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించి, రూ.ఐదు వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఓరుగంటి ప్రభాకర్, పార్లమెంటు నియోజకవర్గ కమిటీ ఉపాధ్యక్షుడు కొల్లు నర్సయ్య, కార్యదర్శి గుండు నాగేశ్వరరావు, మునగాల, నడిగూడెం మండల పార్టీల అధ్యక్షులు నాదెళ్ల గోపాలరావు, గుర్వయ్య, నాయకులు సుబ్బారెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

సీఎం సభను జయప్రదం చేయాలి

మోతె : సూర్యాపేటలో ఈ నెల 20న జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శీలం సైదులు, మండల ప్రధాన కార్యదర్శి మద్ది మధుసుదన్ రెడ్డి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. మండలం నుంచి 10 వేల మంది బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు సభకు హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, యూత్ అధ్యక్షుడు జానిపాష, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

‘అధికార పార్టీ కార్యకర్తలకే దళితబంధు’

మునగాల : మండలంలోని తిమ్మారెడ్డిగూడెంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు తమ పార్టీకి చెందిన కార్యకర్తలను మాత్రమే దళిత బంధు పథకానికి ఎంపిక చేశారని పలువురు అర్హులైన దళితులు ఆరోపిస్తున్నారు. గ్రామానికి నాలుగు యూనిట్లు మంజూరయ్యాయని, వాటికి ఎంపిక చేసని వారు అనర్హులని వారికి ఇంటితో పాటు కొంత భూమి, ప్రైవేటు ఉద్యోగాలు ఉన్నాయని, సరైన ఇళ్లు, సెంటు భూమి కూడా లేకుండా గ్రామంలో దళితులు ఎంతో మంది ఉన్నారని గ్రామానికి చెందిన కొచ్చెర్ల భరత్ అనే దళిత యువకుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా అధికారులు పూర్తిస్థాయి విచారణ చేపట్టి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని భరత్ కోరారు.

కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

మునగాల : విద్యాశాఖలోని సమగ్ర శిక్షా అభియాన్‌లో 15 ఏళ్లుగా పనిచేస్తున్న 25 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాంపంగు వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న సమగ్ర శిక్షా, కేజీబీవీ, యూఆర్‌ఎస్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత

హుజూర్‌నగర్ : పట్టణంలోని తిలక్‌నగర్‌లో అనారోగ్యంతో బాధపడుతున్న అంద్రు పాల్‌ను అంబేద్కర్ అసోసియేషన్, ఆశయ సాధన కమిటీ సభ్యులు శుక్రవారం పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఇటీవల వేపలసింగారంలో ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడిన నాగుల్ మీరా కుటుంబానికి పట్టణంలోని మసీదులో బైతుల్‌మాల్ కమిటీ వారు రూ.15 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయా కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

‘గృహలక్ష్మి’ దరఖాస్తులపై విచారణ

చిలుకూరు : గృహలక్ష్మి పథకం దరఖాస్తులపై మండల కేంద్రంలో అధికారులు ఇంటింటికి వెళ్లి విచారణ జరిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గృహలక్ష్మి దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో విచారణ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఈదయ్య, గ్రామ కార్యదర్శి షరీఫ్‌వుద్దీన్, ధర్మయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మండల అధ్యక్షుడిగా శ్రీను

గరిడేపల్లి : భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి గరిడేపల్లి మండల నూతన కార్యవర్గాన్ని శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు గిద్దె రాజేష్, కుర్ర గోపియాదవ్‌లు ప్రకటించారు. సంఘం మండల అధ్యక్షుడిగా మచ్చ శ్రీను, ఉపాధ్యక్షుడిగా గంధం గంగయ్య, ప్రధాన కార్యదర్శిగా జలందర్‌నాయక్ నియమితులయ్యారు. నాయకులు గుర్రం నరేష్‌రెడ్డి, సైదులు, లక్ష్మీనారాయణ, సైదులు తదితరులు ఉన్నారు.

అసెంబ్లీ సీటు దళిత మహిళకు కేటాయించాలి

నడిగూడెం : వచ్చే ఎన్నికల్లో కోదాడ అసెంబ్లీ సీటును దళిత మహిళకు కేటాయించాలని నడిగూడెం జెడ్పీటీసీ సభ్యురాలు బాణాల కవిత శుక్రవారం సీఎం కేసీఆర్‌ను ఒక ప్రకటనలో కోరారు. మండలంలో తాను ఐశ్వర్ స్వచ్ఛంద సంస్థ పేరుతో అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించానని, సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో ఉద్యమంలో పనిచేశానన్నారు. వచ్చే ఎన్నికలలో తనకు అవకాశమివ్వాలని ఆమె కోరారు.

యోగాతో మానసిక ఒత్తిడిని జయించొచ్చు

హుజూర్‌నగర్‌రూరల్ : యోగా చేయడంతో శారీరక, మానసిక ఒత్తిడిని జయించవచ్చని సర్పంచ్ శాసనాల నాగసైదులు, యోగా గురూజీ నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గోపాలపురంలోని ప్రాథమిక పాఠశాలలో అనుష్ఠాన యోగా శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో యోగా శిక్షణ క్లాసులను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో హుజూర్‌నగర్ పీఏసీఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్‌గౌడ్, వీరమల్ల సుందర్, లీలావతి, నవీన్‌నాయక్, శ్రీనివాసాచారి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలపై కనకదుర్గమ్మ దీవెనలు ఉండాలి

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

గరిడేపల్లి : హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రజలపై శ్రీకనకదుర్గమ్మ, ముత్యాలమ్మల దీవెనలు ఉండాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరుగుతున్న శ్రీకనకదుర్గ పండుగ, వనభోజన మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్, హుజూర్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, సర్పంచ్ త్రిపురం సీతారాంరెడ్డి, ఎంపీటీసీ స్వప్న, ఉపసర్పంచ్ సైదాబీరాజ మహ్మద్, పెండెం వీరయ్యగౌడ్, బొంత వెంకట్‌రెడ్డి, సైదులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.



శ్రీకనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి, తదితరులు

కులమతాలకు అతీతంగా ‘ఓజో’ సేవలు

మఠంపల్లి : మండలంలోని గుండ్లపల్లికి చెందిన నాగరాణి అనే మహిళ అనారోగ్యంతో బాధపడుతోంది. దీంతో శుక్రవారం ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు బాధితురాలి ఇంటికి వెళ్లి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓజో ఫౌండేషన్ ఆధ్వర్యంలో కులమతాలకు అతీతంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం మండలంలోని రఘునాథపాలెంలో నూతనంగా నిర్మించిన రజకుల ఆరాధ్య దైవం మడేలయ్యస్వామి విగ్రహ ప్రతిష్ఠాప మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట ఓజో నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుక్కల వెంకన్న, తదితరులు ఉన్నారు.



గుండ్లపల్లిలో నాగరాణికి ఆర్థికసాయం చేస్తున్న ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు

సామాజిక తనిఖీతో జవాబుదారీతనం

- ఏపీడీ పెంటయ్య

పాలకవీడు : ఉపాధి హామీ నిధులను పారదర్శకంగా వినియోగించడంతో పాటు కూలీల హక్కుల పరిరక్షణకు సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నామని డీఆర్‌డీఓ ఏపీడీ పెంటయ్య తెలిపారు. శుక్రవారం పాలకవీడు మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం పనులపై నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదికలో ఆయన మాట్లాడారు. సామాజిక తనిఖీతో జవాబుదారీతనం పెరుగుతుందన్నారు. గ్రామ పంచాయతీ, ఉపాధిహామీ పనులకు వేర్వేరుగా రిజిష్టర్లు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం మండలంలోని 22 గ్రామపంచాయతీల్లో 01-11-2020 నుంచి 31-03-2023 వరకు ఉపాధి హామీ పనుల ద్వారా రూ.6,55,23,101 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. దీనిపై స్టేట్ రీసోర్స్ పర్సన్ రమేష్ ఆధ్వర్యంలో డీఆర్‌పీలు, వీఆర్‌పీల బృందం అన్ని గ్రామాల్లో తనిఖీలు పూర్తిచేసి నివేదికలు తయారు చేశారన్నారు. ఇందులో రూ. 5,64,95,256 కోట్లు కూలీలకు, రూ. 90,27,845 లక్షలు మెటీరియల్‌కు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామ పంచాయతీల వారిగా తనిఖీ బృందం నివేదికలు చదివి వినిపించారు. హరితహారం కింద నాటిన మొక్కలు మండలంలో యాభైశాతం వరకు మాత్రమే బతికి ఉండడం, మస్టర్లలో సంతకాలు లేకపోవడం, డిమాండ్ లేకుండానే పనుల నిర్వహణ, జాబ్‌కార్డులు అప్‌గ్రేడ్ చేయకపోవడం, చేసిన పనుల్లో వ్యత్యాసం, రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడం వంటి లోపాలను గుర్తించడం జరిగిందన్నారు. ఆయా గ్రామాల్లో సంబంధిత బాధ్యులకు రూ.9,000 జరిమానాలు విధించగా, రూ. 4,17,201 లక్షలు రికవరీకి ఆదేశించారు. సంబంధిత కార్యదర్శులు, టీఏ, పీఆర్ ఏఈ, ఎంపీడీఓలపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా విజిలెన్స్ అధికారి లచ్చిరాంనాయక్, ఎంపీపీ భూక్యా గోపాల్, ఎంపీడీఓ వెంకటాచారి, డీఆర్‌పీలు, వీఆర్‌పీలు, సర్పంచ్‌లు, కార్యదర్శులు, టీఏలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఆర్‌డీఓ ఏపీడీ పెంటయ్య

చిరుధాన్యాల ఉత్పత్తులతో స్వయం ఉపాధి

గరిడేపల్లి : మండలంలోని కల్మలచెరువు గ్రామంలో యువతులు, మహిళలకు శుక్రవారం చిరు ధాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తులపై గడ్డిపల్లి కేవీకే ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కేవీకే శాస్త్రవేత్త సుగంధి మాట్లాడుతూ ప్రస్తుత సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించారని దీంతో చిరుధాన్యాలు, వాటి ఉత్పత్తుల వినియోగంపై గ్రామాల్లోని మహిళలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. చిరుధాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేసుకొని మార్కెంటింగ్ చేపట్టడంతో యువతులు స్వయం ఉపాధి అవకాశాలు పొందవచ్చన్నారు. చిరు ధాన్యాలు అయిన రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు మొదలైన వాటితో బిస్కెట్స్, కేక్, దిల్‌పసంద్, రాగి లడ్డు, మురుకులను తయారు చేయు విధానంపై వివరించారు. కార్యక్రమంలో యువతులు, మహిళలు తదితరులున్నారు.



చిరుధాన్యాల ఉత్పత్తులపై అవగాహన కల్పిస్తున్న కేవీకే శాస్త్రవేత్త సుగంధి

పెద్దచెరువు భూమి ఆక్రమణకు యత్నం

- అడ్డుకున్న అధికారులు

కోదాడ : అధికారులు ఎన్ని రకాల చర్యలు తీసుకున్నా కోదాడ పెద్దచెరువు ఆక్రమణ ఆగడం లేదు. మునక పట్టాల పేరుతో విలువైన చెరువు స్థలాన్ని ఆక్రమిస్తున్నారు. తాజాగా పట్టణ పరిధిలోని ఆర్‌ఎస్‌వీ ఫంక్షన్ హాల్ పక్కన చెరువు మునక స్థలాన్ని పలువురు ఆక్రమించడానికి ప్రయత్నించారు. అక్కడ ఏకంగా గోడ నిర్మాణం చేపట్టారు. ఈ విషయంపై స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేయడంతో మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని పనులను అడ్డుకున్నారు. అయితే తమకు మునక పట్టా ఉందని ఆక్రమణదారులు చెబుతున్నారు. మునక పట్టా ఉంటే నీరు లేనప్పుడు సాగు చేసుకోవాలని, అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని అధికారులు వారికి స్పష్టంగా వివరించడమే కాకుండా తక్షణమే నిర్మాణాలను తొలగించాలని లేనిపక్షంలో శనివారం తామే కూల్చివేస్తామని హెచ్చరించినట్లు కోదాడ రెవెన్యూ ఆర్‌ఐ వెంకటనగేష్ తెలిపారు.



కోదాడలో పెద్దచెరువును ఆక్రమించి గోడ నిర్మిస్తున్న కబ్జాదారులు

భక్తిశ్రద్ధలతో శ్రావణమాస పూజలు

గరిడేపల్లి : మండల కేంద్రంలోని శ్రీకోదండ రామాలయంలో శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు సుదర్శనం శ్రీనివాసాచార్యులు, సుదర్శనం రాజన్‌చార్యులు వేద మంత్రోత్సవాలతో లక్ష్మీదేవికి పంచామృతాభిషేకం చేశారు. భక్తులు కుంకుమ, పసుపుతో నిరాజన మంత్రపుష్పం గావించారు. మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బూరుగడ్డ ఆలయంలో కుంకుమ పూజలు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో గల శాల్మలీకంద శ్రీఆదివారాహ శ్రీలక్ష్మీనరసింహ శ్రీవేణుగోపాలస్వామి దేవాలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా భక్తులు సహస్ర కుంకుమార్చనలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సుప్రభాతసేవ, ఆరాధన, పంచామృతాభిషేకం, మంగళాశాసనం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గందు సైదులు, ధర్మకర్త సురభికుషాల్, ఈఓ ఎంపీ లక్ష్మణ్‌రావు, మహిళలు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : శ్రావణ మాసం మొదటి శుక్రవారం సందర్భంగా నేరేడుచర్లలోని విజయదుర్గ ఆలయంలో భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు ములుగు శ్రీనివాసాచార్యులు వేద మంత్రాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. భక్తులు పాల్గొన్నారు.



గరిడేపల్లిలోని కోదండరామాలయంలో పూజలు చేస్తున్న మహిళలు

5 తులాల బంగారం, నగదు చోరీ

హుజూర్‌నగర్ : రాత్రి సమయంలో దొంగలు ఇంట్లోకి చొరబడి చోరీకి పాల్పడిన సంఘటన హుజూర్‌నగర్ పట్టణంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్‌ఐ హరికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం .. పట్టణంలోని పాలిశెట్టి వెంకటేశ్వరరావు ఇంట్లోకి గురువారం రాత్రి దొంగలు ఇంటి వెనుక తలుపు ద్వారా వచ్చి బెడ్ రూంలో ఉన్న బీరువా తెరిచి సుమారు 5 తులాల బంగారపు వస్తువులు, రూ.45 వేల నగదు అపహరించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

మిషన్ భగీరథ నీరు వృథా

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వెనుక మిషన్ భగీరథ పైపు పగిలిపోవడంతో గత వారం రోజులుగా నీరు వృథాగా పోతోంది. అయినా పట్టించుకునే నాథుడు లేడని స్థానికులు అంటున్నారు. మిషన్ భగీరథ అధికారులు స్పందించి పైపులైన్‌కు మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టాలని కోరుతున్నారు.



వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీరు